# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

బుధవారం 5 జూన్ 2024

పేజీలు : 8




మంగళవారం నాడు వెలువడ్డ 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఆ స్థానం నుంచి వరుసగా రెండోసారి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన విజయంలో కీలక పాత్ర పోషించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు, ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్కా వేణుగోపాల్ సంజయ్‌కుమార్‌ను కలిసి శుభాకాంక్షులు తెలిపారు. ఈ క్రమంలో వేణుగోపాల్‌ను ఆప్యాయంగా కలకరించిన సంజయ్ ఆలింగనం చేసుకొని ప్రత్యేకంగా అభినందిస్తున్న దృశ్యం.
– మేజర్‌న్యూస్, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

### మల్కాజిగిరిలో భారీ మెజారిటీతో

# ఈటల రాజేందర్ గెలుపు

▶▶ మల్కాజిగిరిపై ఎగిరిన కాషాయం జెండా ▶▶ **3,91,655** ఓట్ల భారీ మెజారిటీతో ఈటల

▶▶ రెండవ స్థానంతో సరిపెట్టుకున్న పట్నం సునీత మహేందర్ రెడ్డి ▶▶ మూడవ స్థానానికి పడిపోయిన ఆర్. ఎల్.ఆర్






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 04)ః దేశంలోనే అతి పెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజిగిరి నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో గెలుపొందారు. బి.జె.పి కాషాయం జెండా మల్కాజిగిరి గడ్డ పై ఎగురవేసింది. ఇక్కడి నుంచి పోటీ చేసిన ఆ పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి పై ఈటెల రాజేందర్ 3,91,655 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. ఇక ఇక్కడ నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి 5,91,499 ఓట్లు సాధించి, రెండవ స్థానంలో నిలువగా, 2,97,636 ఓట్లు పొందిన బీ.ఆర్.ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మూడవ స్థానంలో నిలిచారు. మిగతా 3లో

### ఘనంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

# జన్మదిన వేడుకలు

★ వేడుకలకు భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు,కార్యకర్తలు



వికారాబాద్ మేజర్‌న్యూస్ (జూన్ 04)ః తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను వికారాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్ద ఎత్తున జరుపుకున్నారు. ముందు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శ్రీ అనంతపద్మనాభ స్వామిని దర్శించుకున్నారు. మిగతా 3లో



## కొండా విజయంతో సర్దార్‌నగర్, మన్మర్రిల్లో సంబరాలు



షాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 04) : చేవెళ్ల ఎంపీగా బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని షాబాద్ మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు బ్యాండ్ మేళాల మధ్య భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు బాణాసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ... గతంలో షాబాద్‌లో బీజేపీ పార్టీ బలహీనంగా ఉండేదని అన్నారు. కానీ తాజా పరిస్థితుల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల దృడ సంకల్పంతో బలపడుందని అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన రత్నంకు సైతం షాబాద్‌లో ఆశాజనకమైన ఓట్లు పోలయ్యాయని గుర్తుచేసుకున్నారు. అయితే తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ చరిష్మా, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మంచితనంతో బీజేపీకి భారీగా ఓట్లు పోలయ్యాయని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత ఆత్మ విశ్వాసంతో ముందుకెళుతూ... పార్టీని పటిష్ఠ పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా

▶▶ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను మట్టి కరిపించిన కొండా ▶▶ సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిపై... ▶▶ **1,72,897** ఓట్ల మెజార్టీతో ఘన విజయం ▶▶ మూడో స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్ అభ్యర్థి ▶▶ సంబరాల్లో బీజేపీ శ్రేణులు ▶▶ నియోజకవర్గం కేంద్రంలో బాణాసంచా కాల్చి ఆనందోత్సవాలు ▶▶ భారీ మెజార్టీ అందించిన చేవెళ్ల ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన కొండా ▶▶ ఓటమిని అంగీకరిస్తున్నానని మీడియాకు తెలిపిన కాంగ్రెస్ అభ్యర్థి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 04) : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో తొలిసారి కాషాయ జెండా రెపరెపలాడింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చేవెళ్ల ప్రజలు బీజేపీకి ఓ చరిత్రాత్మకమైన విజయాన్ని అందించారు. సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిపై 1,72,897 ఓట్ల భారీ ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఘన విజయం సాధించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీగా ఐదు సంవత్సరాలు చేవెళ్ల నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించిన గడ్డం రంజిత్‌రెడ్డి ఆఖరు నిమిషంలో కాంగ్రెస్‌లో చేరి బరిలో నిలిచారు. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య గట్టి పోటీ ఉంటుందని భావించిన రాజకీయ విశ్లేషకుల అంచనాలకు చేవెళ్ల ప్రజలు ఇచ్చిన తీర్పు పూర్తిగా విరుద్ధంగా వెలువడింది. ఓ వైపు మోడీ చరిష్మా, మరోవైపు కొండా నిరాడంబరత తోడవ్వడంతో చేవెళ్ల గడ్డపై బీజేపీ విజయం ఏకపక్షమైంది. అయితే అందరికంటే ముందే తమ అభ్యర్థిగా గడ్డం రంజిత్‌రెడ్డిని ప్రకటించిన బీఆర్ఎస్... రంజిత్‌రెడ్డి నిర్ణయంతో డైలమాలో పడింది. మిగతా 2లో

# చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా

**మొదటిపేజీ తరువాయి...** ఈ షాక్‌నుంచి తేరుకొని కాసానిని తమ అభ్యర్థిగా బరిలోకి దించిన బీఆర్ఎస్ ఏ స్థాయిలో ప్రత్యర్థి పార్టీలకు పోటీ ఇవ్వలేక చ తికిలపడింది. చివరకు 1,78,968 ఓట్లు దక్కించుకొని మూడో స్థానంతో సరిపెట్టుకుంది.

సెంటిమెంట్‌కు కొండా చెక్

హైదరాబాద్ నుంచి విడిపోయి సపరేటుగా 2009లో పార్లమెంట్ నియోజకవర్గంగా ఏర్పడ్డ చేవెళ్లలో ఒకసారి గెలిచిన వ్యక్తిమరోసారి విజయం సాధించలేరు. నియోజకవర్గం ఏర్పడ్డ తొలిసారి ఎస్.జైపాల్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి విజయం సాధించగా.. రెండోసారి 2014లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన సునాయాస విజయాన్ని దక్కించుకున్నారు. ఇక 2019 సార్వత్రిక ఎన్నికల్లో గడ్డం రంజిత్‌రెడ్డి విజయం సాధించి ఐదేళ్లు చేవెళ్ల ఎంపీగా కొనసాగారు. తాజాగా రంజిత్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగగా... బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రెండోసారి చేవెళ్ల ఎంపీగా విజయం సాధించి ఆ సెంటిమెంట్‌కు చెక్ పెట్టారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు

చేవెళ్లలో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలారు. అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లో సైతం బాణాసంచ కాల్చుతూ, ర్యాలీలు తీస్తూ... సంబరాలు చేసుకున్నారు. చేవెళ్లలో కొండా విజయంతో పాటు మరోసారి కేంద్రంలో ఎన్‌డీఏ కూటమి అధికారాన్ని కైవసం చేసుకునేందుకు అవసరమైన మెజార్టీ సీట్లు దక్కడంతో బీజేపీ శ్రేణులు ఆనందోత్సాహాల్లో మునిగి తేలారు.

# ఓటమిని అంగీకరించిన రంజిత్



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా భారీ తేడాతో పరాజయం పాలైన రంజిత్‌రెడ్డి ఓట్ల లెక్కింపు పూర్తి కాకుండానే కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ వేవ్‌ను అంచనా వేయలేకపోయానని అన్నారు. అర్బన్ ప్రాంతాల్లో బీజేపీ వేవ్‌ను కవర్ చేసే అవకాశం లేకపోయిందన్న ఆయన బీజేపీ అభ్యర్థి మంచి విజయాన్ని కైవసం చేసుకున్నారని, ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలందరికీ... కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్న రంజిత్‌రెడ్డి... ఏ విషయంలోనైనా నానుంచి లోపాలు ఉంటే మన్నించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. కారణాలు ఏవైనా ఓటమిని అంగీకరిస్తున్నానని రంజిత్‌రెడ్డి తెలిపారు.

# కూటమి విజయంలో జనసేనాని పాత్రం కీలకం

## జనసేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి దర్శన్




షాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 04) : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఘన విజయం సాధించేందుకు అవసరమైన ప్రణాళికలు రచించడంలో జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ పాత్ర ఎంతో కీలకమైనదని ఆ పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి అన్నారు. కూటమిలో భాగంగా మిత్రదర్మాన్ని గౌరవించి జనసేన పోటీ చేసిన అన్ని నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించి వందకు వందశాతం ఫలితాలను దక్కించుకున్న పవన్ కళ్యాణ్ రాజకీయ చతురత అనిర్వచనీయమైనదని, తన పార్టీ విజయంలోనే కాకుండా... ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ, టీడీపీలను ఒక్కతాటిపైకి తెచ్చి కూటమిగా ఏర్పాటు చేయడంలో ఆయన చేసిన కృషి అంతాఇంతా కాదని కొనియాడారు. ఈ నేపథ్యంలో జనసేనాని పవన్‌కళ్యాణ్ విజయం సాధించిన సందర్భంగా... షాబాద్ మండల కేంద్రములో చేవెళ్ల అసెంబ్లీ ఇంఛార్జి దర్శన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు కేక్ కట్ చేసి, బాణ సంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి, ఉపాధ్యక్షుడు లక్దారం నర్సింలు, కుర్వ నర్సింలు, యూత్ అధ్యక్షుడు గడ్డం శివ, యూత్ ఉపాధ్యక్షుడు జక్కని నవీన్, నాయకులు మల్లేష్, బాలరాజు, శ్రీశైలం, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ప్రవేశ ఫలితాల్లో లలిత్ మనోహర్ గుప్తాకు రాష్ట్ర రెండో ర్యాంకు



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 04): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కే. లలిత్ మనోహర్ గుప్తా రాష్ట్ర రెండో ర్యాంకు సాధించినందుకు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని త్రివేణి నగర్ చెందిన డి ఆర్ డి ఓ ఉద్యోగి కె.కిషోర్ శ్రీవేణి దంపతుల కుమారుడు కె. లలిత్ మనోహర్ గుప్తా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మొత్తం 120 మార్కులకు గాను 119 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలో రెండో ర్యాంకు సాధించాడు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వార్షం వ్యక్తం చేశారు. ఇది మాకెంతో గర్వకారణం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించాలని ఉండాలని అభిలాషిస్తున్నారు.

# దేశంలో ఎన్డీయే కూటమిదే ఫలితాల జోరు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 04): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామం బిజెపి కార్యాలయంలో నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు తోపాటు కార్పొరేషన్ అధ్యక్షుడు పలువురు నేతలు కలిసి ఫలితాల వీక్షణ టీవీలో తిలకిస్తున్నారు. దేశ ఎన్నికల ఫలితాలను మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కార్యాలయంలో వీక్షిస్తున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు సహా బీజేపీ నాయకులు. రాష్ట్రంలోనూ బీజేపీకి అనూహ్య ఫలితాలు వస్తాయన్నారు. చేవేళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి ప్రస్తుతమున్న మేజార్టీ కన్నా... అఖండ మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు అందెల.

## కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుతో మీర్పేట్‌లో సంబరాలు

★కార్పొరేషన అధ్యక్షుడు పెండ్యాల నరసింహ



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 04): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేషన్ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ ఆధ్వర్యంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుతో మీర్పేట్ చౌరస్తాలో బాణ సంచారం కాల్చి సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెజార్టీ భారీ మెజార్టీతో భారతీయ జనతా పార్టీ మహేశ్వర నియోజకవర్గంలో మొదటిసారి గెలవడం ఆనందంగా ఉందన్నారు. కార్పొరేషన్ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ కు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు నీలా రవి నాయక్, ఇంద్రావత్ రవి నాయక్, వేముల నరసింహ, జిల్లాల అరుణ ప్రభాకర్ రెడ్డి,కిషోర్, సోమేశ్, మధు, వివిధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు, బిజెపి బిజెవైఎం కార్యదర్శులు మహిళలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి గెలుపుతో స్వీట్లు పంచిన బిజెపి నేత కేశబోయిన శ్రీధర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గ ప్రజలు మరొకసారి అభివృద్ధికి పట్టం కట్టారని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన అన్నారు. కిషన్ రెడ్డి ఎంపీగా గెలవడంతో హిమాయత్ నగర్ డివిజన్ లో స్వీట్లను పంచారు. ఈ సందర్భంగా కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ.. గత 5 సంవత్సరాలలో కిషన్ రెడ్డి సికింద్రాబాద్ అభివృద్ధి కోసం ఏంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మరొకసారి విజయం సాధించిన కిషన్ రెడ్డికి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజిత్, శ్రీశైలం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనుడి గెలుపుతో షాద్‌నగర్‌లో సంబురాలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 04): జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యేగా 70,534ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడంపట్ల షాద్‌నగర్‌లో జనసైనికులు సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో నినాదాలు చేస్తూ ముఖ్యకూడలికి ర్యాలీగా వచ్చారు. అనంతరం ఒకరికొక్కరు స్వీట్లు తినిపించుకుంటూ బాణా పేల్చి సంబురాల్లో పాల్గొన్నారు. అనంతరం పలువురు జనసైనికులు మాట్లాడుతూ.. ఏపీ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, నేడు కూటమి అధికారంలోకి వస్తుందంటే అది పవన్ కృషి ఫలితమేనన్నారు. జనసేన పోటీ చేసిన 21స్థానాల్లో 100శాతం స్ట్రైక్‌రేట్‌తో విజయం సాధించడం అంటే మామూలు విషయంకాదని, అది కేవలం ఒక్క పవన్ కళ్యాణ్‌కే సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్పుల రాజునాయక్, ఎండీ.అశ్రఫ్, పవన్‌నాయక్, పార్థు, నాగరాజు, దాసరి శ్రీను, బిచ్చునాయక్, జగన్‌నాయక్, అరవింద్, శ్రీకాంత్, అంజి, మహిపాల్, నాని, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అరుణమ్మ విజయంతో నేతల సంబురాలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 04): పాలమూరు పార్లమెంట్‌లో బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన డీకే అరుణ అఖండ విజయం సాధించడంతో బీజేపీ నేతలు షాద్‌నగ ర్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అందె బాబయ్య ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ముఖ్యకూడలికి తరలివచ్చి టపాసులు పేల్చి స్వీట్లు పంచి పెడుతూ ఒకరికొక్కరు తినిపించుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలో ప్రజలు బీజేపీకి పట్టం కట్టడం శుభ పరిణామమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే వ్యతిరేకతతో బీజేపీకి ఓటు వేశారని, ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమిగతే పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కక్కునూరి వెంకటేష్‌గుప్త, మనోహర్‌రెడ్డి, హరిభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో బీజేపీ నాయకుల సంబరాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 04) : కేంద్రంలో ముచ్చటగా మూడవ సారి మోడీ బీజేపీ ఏర్పాటు చేయడం, చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపొందడం సంతోషంగా ఉందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు కొండె మహేష్ యాదవ్ అన్నారు. మంగళవారం ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో కార్పోరేషన్‌లో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మాలింగం, మల్లారెడ్డి, కార్పొరేటర్లు, భూపాల్‌గౌడ్, ప్రశాంత్‌నాయక్, ప్రధాన కార్యదర్శి నరేష్, గోపి, శేఖర్ ముదిరాజ్, యువ అధ్యక్షులు ప్రవీణ్, మహిళా మోర్చ శివలీల, బీజేవైఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో భారీ మెజారిటీతో ఈటల రాజేందర్ గెలుపు



ఈటెల రాజేందర్‌కు ధృవీకరణ పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి

**మొదటిపేజీ తరువాయి...**

దీనితో ఇంతకాలం నెలకొన్న ఉత్కంఠతకు తెరపడింది. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కీసర మండలం బో గారం లోని హోలీమేరీ కళాశాలలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాల ఓట్లు, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఎల్.బి.నగర్ అసెంబ్లీ ఓట్లు, వెస్లీ కాలేజీ లో కంటోన్మెంట్ నియోజక వర్గం ఓట్లు లెక్కింపు చేశారు. ఈ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్లను రౌండ్ల వారీగా లెక్కింపు చేపట్టారు. మొత్తం 21 రౌండ్లుగా ఓట్ల లెక్కింపు చేపట్టారు.

**ప్రతి రౌండ్ లోనూ ఈటల రాజేందర్‌కే మెజారిటీ:**

కాగా, బి.జె.పి అభ్యర్థి ఈటెల రాజేందర్ ప్రతి రౌండ్ లోనూ తన ఆధిక్యతను కనపరుస్తూ వచ్చారు. ఏ ఒక్క రౌండ్ లోనూ కాంగ్రెస్ ఆధిక్యతను కనపర్చ లేక పోయింది. ఇక, బి.ఆర్.ఎస్ మూడవ స్థానానికి పడిపోయింది. ఇక్కడి నుంచి పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థి తల్లడ వెంకటేశ్వర్లు కి 6,731ఓట్లు రాగా, బి.ఎస్.పి అభ్యర్థి శీలం అనితా రెడ్డికి 4,706 ఓట్లు పోలయ్యాయి. ఇదిలా ఉండగా ఈ నియోజక వర్గంలో నోటా కు 13,168 మంది ఓటర్లు ఓట్లు వేయటం గమనించవలసిన విషయం.

ఈటెల మెజారిటీ...3,91,475
ఈటెలకు వచ్చిన ఓట్లు :9,91,042
పట్నం సునీతకు :5,99,567 ఓట్లు
రాగిడి ఆర్.ఎల్.ఆర్‌కు :3,00,486

**స్వతంత్రులకు వచ్చిన ఓట్లు:**

మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి మొత్తం 22 మంది అభ్యర్థులు పోటీ చేయగా, అందులో బి.జె.పి, కాంగ్రెస్, బి.ఆర్.ఎస్, బి.ఎస్.పి, పోగా మిగిలిన స్వతంత్రులకు వచ్చిన ఓట్లు ఇలా ఉన్నాయి. ఇందులో, అప్పారావ్ కు 1,157 ఓట్లు, సి.హెచ్.రాజయ్య కు 720, పని కుమార్ కు 503, నర్ర సురేందర్ రెడ్డి కి 688, పి.సందీప్ కు 928, బి.దుర్గా ప్రసాద్ కు 776, నక్క యధీశ్వర్ కు 491, కంటే సాయన్నకు 536, చిరిపి రెడ్డి రమేష్ కు 982, టి.వెంకటేశ్వర్లు కు 6,731 ఓట్లు, డి.భిక్షపతికి 1,803, పరీక్షిత్తు రెడ్డికి 1,821, బి.సుధారానికి 1,063, భారత్ దర్శన్‌కు 1,634, ఎం.సంపత్ 1,134, రాజేష్ మిశ్ర కు 1,104, వైష్ణవి ప్రసాద్ కు 1,891 ఓట్లు, ఆర్.సురేందర్ సింగ్ కు 446 ఓట్లు వచ్చాయి.

**మీ విశ్వాసానికి తగినట్టుగా పనిచేస్తా: ఈటెల రాజేందర్**

మల్కాజిగిరి ప్రజలు నా మీద ఉంచిన విశ్వాసానికి తగినట్టుగా పని చేస్తానని ఈటెల రాజేందర్ అన్నారు. తన గెలుపు పత్రాన్ని స్వీకరించటానికి మంగళవారం ఆయన హాలీలీమేరీ కళాశాల వద్దకు వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యులవుతా మన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రం లోని లోక్ సభ 17 సీట్లలో 8 సీట్లు గెలిచి ప్రభుత్వం తో సమానంగా నిలిచామన్నారు. దేశంలో 300 సీట్లు గెలిచి మోడీ దేశంలో మూడోసారి అధికారంలోకి రాబోతున్నారాన్నారు. స్వేచ్ఛ స్వతంత్రం – ప్రగతి ఆత్మగౌరవం కోసం ప్రజలు బీజేపీకి ఓటు వేశారు. తాను మల్కాజగిరి స్థానికుడినని,నా మీద విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కంటోన్మెంట్‌లో రోడ్డు సమస్య, చెరువుల పునరుద్ధరణ, యువతకు ఉపాధి, పేదలకు ఇళ్ళు, మేడ్చల్ జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, వారి నోట్లో నాలుకలా ఉంటానన్నారు.



కార్మికులతో సంబరాలు చేసుకుంటున్న ఈటెల

## ఘనంగా స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్
# జన్మదిన వేడుకలు



స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షులు తెలుపుతున్న నాయకులు

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం ఆలంపల్లి దర్గ వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. తదనంరతం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు జిల్లా నలు మూలల నుండి స్పీకర్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చిన కేక్ కట్ చేసి జన్మదిన శుబాకాంక్షలు తెలిపారు. మరికొందరు నాయకులు ప్రబుత్వ ఆసుపత్రుల్లో, ఆనాశ్రామాలలో అన్నదానం కార్యక్రమాల ను నిర్వహించారు. అదేవిధంగా పలువరు పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, బ్యాగ్‌లు వివిధ వస్తువలను స్పీకర్‌జన్మదినం సందర్భంగా అందజేశా రు. పట్టణంలో ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పండుగ వాతావర ణం నెలకొంది. ఈ వేడుకలకు అనేకమంది నాయకులు రావడం క్యాంప్ కార్యాలయంలో కిక్కిరిసిపోయింది. మొత్తానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహించారు.

## కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు పట్ల
# బిజెపి శ్రేణుల సంబరాలు



స్వీట్లు పంచుతున్న బిజెపి నాయకులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 04):

చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు పట్ల కుల్కచర్ల మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణుల సంబరాలు అంబరానంటాయి. ఈ సందర్భంగా ఒకరికొకరు స్వీట్ తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుతూ టపాకాయలు పేల్చారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ... దేశంలో నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలే మరోసారి విజయానికి కారణమయ్యాయి అని చెప్పారు. బిజెపి విజయానికి కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మహిళా మోర్చా నాయకులు సౌమ్యరెడ్డి, సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య గౌడ్, నాయకులు చంద్రలింగం, జానకిరామ్ చౌహన్, గుడల వెంకటేష్, హనుమంతు, శివ సంతోష్, ప్రవీణ్ కుమార్, నరేష్, అంజి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రహ్లద్ రావు

# మల్కాజ్ గిరి గడ్డ ఈటల అడ్డ

- మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి
- ఈటల గెలుపుతో అంబరాన్నిఅంటిన సంబరాలు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 04)

మల్కాజ్ గిరిలో బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుతో మల్కాజిగిరి అభివృద్ధి దిశగా మారుతుందని మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులతో కలిసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి గెలుపుకై అహర్ని శలు రాత్రింబగలు కష్టపడ్డ కార్యకర్తలకు, మల్కాజిగిరిలో ధర్మం వైపు నిలబడి ఓటు వేసిన ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఈటెల రాజేందర్ గెలుపుతో ఉమ్మడి మండలంలో
# బిజెపి నాయకుల సంబరాలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 04) :

మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపుతో ఉమ్మడి శామీర్‌పేట మండలంలో బిజెపి నాయకులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన ఈటెల రాజేందర్ 3, 91, 475 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. దీంతో ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాలలో బిజెపి నాయకులు ప్రధాన కూడలిల వద్ద బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. తూముకుంటలో కాసుల ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రం శామీర్‌పేటలో బిజెపి నాయకులు సుదర్శన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణా సంచ పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్‌లో మోడీ చిత్రపటాలు బిజెపి జెండాలతో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. కాసుల ఈశ్వర్ గౌడ్ ఈటల రాజేందర్ ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేవేళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కొండా గెలుపుతో సంబరాలు





బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 04): భారీ మెజార్టీతో చేవెళ్ల పార్లమెంట్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుతో బడంగ్పేట్ లో నియోజకవర్గ ఇన్చార్జి అందేల తోపాటు పలువురు బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బడంగ్పేట్ కార్పొరేషన్ లో బాణాసంచా కాల్చిన నేతలుతెలంగాణ సహా దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభంజనం సృష్టించటంతో మహేశ్వరం నియోజకవర్గంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు ఆధ్వర్యంలో సంబరాలు మిన్నంటుకున్నాయి. బడంగ్పేట్ కార్పొరేషన్ నాదర్ గుల్ కార్పొరేటర్, మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ తీసి బాణాసంచా కాల్చారు. ఈసందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... ఆరు గ్యారంటీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి పాలనపై నమ్మకం లేదన్నారు. ఈ ఎన్నికలు రెఫరెండం అన్న రేవంత్ రెడ్డి.. ఇన్చార్జిగా ఉన్న చేవేళ్ల పార్లమెంటులో బీజేపీ భారీ మేజార్టీతో దూసుకెళ్తుందిన్నారు. రాజీనామా చేయకుంటే ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అందెల శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, అధికార ప్రతినిధి రాజశేఖర రెడ్డి, అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, రాజమోనిరాజు, పున్న భిక్షపతి, మంత్రి మహేష్ ముదిరాజ్, తోట ప్రతాప్ రెడ్డి, అరవింద్ రెడ్డి, బీజేవైఎం నాయకులు రాఘవేందర్, ఆర్. రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంగారెడ్డి, బాలాపూర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గుండె నాగార్జున బాబు, అరవింద్, కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, మల్లేష్, రవికాంత్ గౌడ్, పెద్దయ్య, అమరేందర్ రెడ్డి సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో కాంగ్రెస్ సంబరాలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ ( మే 04) నాగర్ కర్నూల్ ఎంపీగా మల్లు రవి విజయం సాధించడం పట్ల మంగళవారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై బాణసంచాలు కాల్చి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ విజయం ప్రజా విజయంగా కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు వస్పులజంగయ్య, గుర్రం కేశవులు, గాజుల శ్రీను, ఖాదర్, శ్రీను, పురుషోత్తం, శేఖర్, కుమార్ గౌడ్. యాదయ్య. మైసయ్య. అయోధ్య. సత్యం. బాబా. వెంకటయ్య. కుమార్. శ్రీను. వెంకటేష్. నర్సింహా. జలాల్. అంజద్. తదితరులు పాల్గొన్నారు.

## మల్లు రవి గెలుపుపట్ల అప్పారెడ్డిపల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



మాడ్గుల, మేజర్న్యూస్ (జూన్ 04): నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్లు తోట చంద్రయ్యయాదవ్, పల్లేటి జంగమ్మయాదయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు స్థానిక రాజీవ్గాంధీ విగ్రహం ఎదుట మాడ్గుల - దొడ్లపహాడ్ రహదారిపై బాణాసంచా కాల్చి కాంగ్రెస్కు, సోనియా, రాహుల్గాంధీ, సిఎం రేవంత్రెడ్డిలకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు కాస సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, వడ్డె యాదయ్య, ఉడుతల లాలయ్యగౌడ్, ఉడుతల శ్రీనుగౌడ్, కాస శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధాని మూడవ సారి గెలుపొందడం శుభపరిణామం : కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి



గండిపేట్, మేజర్న్యూస్ (జూన్ 04) : దేశ ప్రధానిగా నరేంద్రమోడీ మూడవ సారి కావడం శుభపరిణామమని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ఫలితాల ప్రకటన నేపథ్యంలో ప్రధాని మోడీ, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా కొండా విశ్వేశ్వర్రెడ్డిలకు ఓటు వేసిన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే భారీ మెజారిటీతో బీజేపీపార్టీ అధికారంలోకి రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. ప్రధాని మోడీ చరిష్మాతో ఇటు చేవెళ్ల పార్లమెంట్తో పాటు దేశంలోని అన్ని ప్రాంతాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని వెల్లడించారు. బీజేపీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే భారతదేశం కీలకం కానుందని చెప్పారు. ప్రధాని మోడీ సారధ్యంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తిరిగి మోడీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టమైందన్నారు.

## మూడోసారి ప్రధానిగా మోడీ..

★మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 04):మూడోసారి అతిపెద్ద పార్టీగా బీజేపీది, మూడోసారి ప్రధానిగా మోదీ విజయ్ సాదించినందుకు బడంగ్పేట్ సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన శంకర్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తపరిచారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి మూడోసారి అతిపెద్ద పార్టీగా, మూడోసారి ప్రధాని మోడిగా అదే విధంగా చేవెళ్ల పార్లమెంట్ కొండ భారీ మెజార్టీతో గెలవడంతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...1970 తర్వాత ఒక పార్టీ 10ఏళ్లకు పైగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీ లేదు. కానీ బీజేపీ మాత్రమే 50 ఏళ్ల తర్వాత చరిత్ర ను తిరగరాసింది. ఇప్పుడు కూడ సింగిల్ లార్జెస్ట్ పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. బీజేపీ కి 243 వస్తె దాని దరిదాపుల్లో కాదు సగంలో కూడ ఏది లేదు. కాంగ్రెస్ కి అల్లంత దూరాన 98 దగ్గర ఉంది. ఎన్డీఏ 298 ఉంది. 50 ఏళ్ల రికార్డు ను బద్దలు కొట్టిన మోడీ కి ,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు రామిడి చంద్రశేఖర్ రెడ్డి, రాం రెడ్డి కార్యకర్తలు, అభిమానులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన తెలుగు తమ్ముళ్ల సంబురాలు



షాద్నగర్, మేజర్ న్యూస్ (జూన్ 04): ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశంపార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించడంపట్ల షాద్నగర్ పట్టణంలో తెలుగు తమ్ముళ్లు అంబరాన్నంటే రీతిలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫరూఖ్నగర్ మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముఖ్యకూడలికి చేరుకొని బాణా సంచాకాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. చంద్రబాబునాయుడి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు పెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంధం ఆనంద్, వెంకటయ్యగౌడ్, హన్మారి వెంకటయ్య, భాస్కర్గౌడ్, కందూరి అంజయ్యగౌడ్, అప్పన్నగారి భాస్కర్రెడ్డి, భూపతిరెడ్డి, రమేష్, సాయికుమార్, శ్రీను, అనంతయ్య, బక్కని శ్రీను, ఎంసీ రాజు, బక్కని కృష్ణయ్య, యాదయ్య, లింగారం రమేష్, నర్సింహులు, రవి, అశోక్గౌడ్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి సంబురాలు



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 4): కేంద్ర పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అత్యధిక మెజార్టి సాధించి 3వ సారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడంతో అలాగే చెవేళ్ల పార్లమెంట్ బిజెపి సభ్యులు కొండా విశ్వేశ్వర్రెడ్డిని అత్యధిక మెజార్టితో గెలిచిన సందర్భంగా మణికొండ మున్సిపల్లోని బిజెపి పార్టీ నాయకులు, మున్సిపల్ వైస్చైర్మన్ కె.నరేందర్రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు బీరప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్రెడ్డి, అంజన్కుమార్, సిద్దప్ప, రాఘవరెడ్డి, యాదయ్య, వేణు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో టిడిపి కూటమి విజయంతో సంబరాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 04)ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఘనవిజయం సాధించడం పట్ల టిడిపి నాయకులు మంగళవారం ఆమనగల్లు పట్టణంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి జెండాలు చేతబూని పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి బానసంచాలు కాల్చి, స్వీట్లు పంచి పెట్టి చంద్రబాబుకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ యాదిలాల్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వైసిపిఅరాచక, నియంత పాలనకు చరమగీతం పాడి ఆ రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి ప్రజలు చరిత్ర సృష్టించారని ఆయనకొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కండే భాస్కర్, రాములు, కుమార్ గౌడ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 4) : చేవెళ్ల బండారు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌లో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులుగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమీప ప్రత్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిపై లక్ష65వేల6175 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపోందారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 7లక్షల98వేల517 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి 6లక్షల30వేల861 వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని

## –చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా
## –ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా

జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు లక్ష77వేల540 వచ్చాయి. 14టేబుల్ 23రౌండ్లలో జరిగిన కౌంటింగ్‌లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అధిక్యం సాధించారు. చేవెళ్ల ఎంపీగా గెలుపొందిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక ధృవీకరణ పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... ఈ గెలుపు ప్రజల గెలుపు అని, నన్ను గెలిపించేందుకు బీజేపీ పార్టీ కార్యకర్తలు రెండు నెలలపాటు శ్రమించారని, వారికి రుణపడి ఉంటానని తెలిపారు. చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపాపరు.

కొండా గెలుపుతో సంబరాలు

చేవెళ్ల ఎంపీగా బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో చేవెళ్లలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచెలు పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి విజయం

## ఘట్కేసర్‌లో ఆ పార్టీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 04): ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి విజయం సాధించడం పట్ల మంగళవారం ఘట్కేసర్ లో ఆ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఉమ్మడి మండల టిడిపి అధ్యక్షుడు వేముల సంజీవ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి, ఎన్టీఆర్ చిత్రపటానికి వేముల సంజీవ గౌడ్ పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీటీడీపి మండల ఉపాధ్యక్షుడు సామల జగన్మోహన్ రెడ్డి, కొత్త బిక్షపతి గుప్తా, టి. తిరుపాల్, పాటి సురేందర్ రెడ్డి, టి. మహేష్, బొట్టు సూరి, ఉడుతల మధుబాబు, జి. చంద్రయ్య, మడ్డి రాము, బత్తుల మహేష్,యారుకల అశోక్ గౌడ్ పాటి జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 04) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్‌పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. అల్వాల్ పరిధిలోని బొల్లారం కు చెందిన, తుమ్మల నరేందర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి తుమ్మల లక్ష్మీ రెడ్డి, కుమార్తె తుమ్మల నవ్య రెడ్డి, కుమారుడు తుమ్మల పవన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి వెండి కిరీటం బహుకరించారు. అలాగే అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.





# ‘మల్లియలారా మాలికలారా’ కళాసమ్మేళనం..



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ : శ్రీరాగరమ్య కల్చరల్ సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ ‘మల్లియలారా మాలికలారా ’సంగీతం,నృత్య , సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా మల్‌రెడ్డి రామ్‌రెడ్డి (ఛైర్మన్ తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్ మెంట్ అథారిటీ), విశిష్ట అతిథిగా కొత్తపల్లి జైపాల్‌రెడ్డి( డైరెక్టర్ రైతు సేవ సహకార సొసైటీ బ్యాంక్),అశోక్ గుజ్రాల, శిరీషదేవి,హేమ వనసర్ల,సౌజన్య, భరణి, అపర్ణ, సౌమ్య, రాణి ప్రియ,ధనలక్ష్మి, సాయిసింధు, మాధవిశర్మ, జానకి, డా.సౌజన్య రాజన్‌లు అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రమ్య (వ్యవస్థాపక అధ్యక్షురాలు )ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.ఈ కార్యక్రమం పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగింది.

# ఏపీలో టీడీపీ గెలుపుతో వడ్డేపల్లి ఎంక్లేవ్‌లో సంబరాలు

## పాల్గొన్న పీ.ఎస్.ఆర్.కే. భగవాన్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ కూటమి అఖండ విజయం సాధించడంతో కూకట్ పల్లి వడ్డేపల్లిలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భగవాన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత పి ఎస్ ఆర్ కే భగవాన్ పాల్గొని మిఠాయి లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన కూటమి అభ్యర్థులు విజయం సాధించడం అభినందించగా పరిణామన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అడ్డాల వెంకటరత్నం, ఫణి, ఎం.వి.ఆర్ వెంకట్ రావు, దుర్గాప్రసాద్, రాజశేఖర్, హరి, రామచంద్ర రావు, వెంకటరమణ, శర్మ, డాక్టర్ సంతోష్, సుఖేష్, నిరూప్, చక్రవర్తి, సుజిత్, పృధ్వి, శ్యామ్, అగ్ని, వట్టి శ్రీనివాస్, సీతారామరాజు, బాలాజీ, బాబి, నరేంద్ర, రవీంద్ర, రంగరావు, అనుదీప్, రాంబాబు, కౌశిక్, మారుతి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టప్ప కుటుంబానికి కౌండిన్య పొదుపు సంఘం ఆసరా

## రూ.10 వేల ఆర్థిక సాయం అందించిన సభ్యులు



షాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 04) : మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామానికి చెందిన కలాల్ కిష్టప్ప గౌడ్ (52) సోమవారం అనారోగ్యంతో మరణించాడు. కిష్టప్ప అకాల మరణం విషయం తెలుసుకున్న షాబాద్ మండల కౌండిన్య పొదుపు సంఘం సభ్యులు, గౌడ సంఘం సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ క్రమంలో పెద్ద దిక్కును కోల్పోయిన కిష్టప్ప కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో మండల గౌడ సంఘం, కౌండిన్య పొదుపు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం కింద అందజేశారు. ఈ సందర్భంగా కౌండిన్య పొదుపు సంఘం సభ్యులు మాట్లాడుతూ... మండల పరిధిలోని గౌడ కుటుంబాలన్నింటికీ ఏ ఆపద వచ్చినా... అన్ని వేళలా అండగా నిలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య పొదుపు సంఘం సభ్యులు, షాబాద్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి గెలుపు ఆనందదాయకం : లక్ష్మణ్ రెడ్డి

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ సికింద్రాబాద్ ఎంపీ గా అజాత శత్రువు జి.కిషన్ రెడ్డి రెండోసారి వరుసగా గెలవడం ఆనందదాయకంగా ఉందని యూసఫ్ గూడ బిజెపి నాయకులు లక్ష్మణ్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం లోను, సికింద్రాబాద్ లోను బిజెపి గెలవడం తో ఈ సందర్భంగా పలువురికి మిఠాయిలు పంపిణి చేశారు. కిషన్ రెడ్డి గెలుపు కి కృషి చేసిన నాయకులకు, కార్య కర్తలందరికీ ధన్యవాదాలు తెలుపారు.

# భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల గెలుపుతో సంబరాలు చేసుకున్న పార్టీ నాయకులు





తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జూన్ 04) : పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో భాగంగా భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.తుర్కయంజాలు అంబేద్కర్ కూడలిలో బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, నాయకులు కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్,గుడ్ల అర్జున్,వెంకట్రావు,గౌని రామ్ గౌడ్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు - బైకు డీ

● గాయాల పాలైన బైక్ డ్రైవర్ను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి
● బస్సులో ఉన్న 50 మందికి పైగా ప్రయాణికులు సురక్షితం
● బస్సు డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



ప్రమాదంలో మృతిచెందిన కొన్నింటి అంజయ్య

కోటపల్లి,మేజర్‌న్యూస్ (జూన్ 04): కోటిపల్లి నుండి వికారాబాద్ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొన్న సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లింగంపల్లి చౌరస్తా వద్ద మంగళవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కోటపల్లి ఎస్సై స్రవంతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కోటపల్లి నుండి 55 మంది ప్రయాణికులను తీసుకుని వికారాబాద్‌కు వెళుతున్న లోకల్ బస్ ( ఏపీ 29 జడ్ 3242) లిం గంపల్లి చౌరస్తా వద్ద రామాపూర్ వైపు నుండి ఎదురుగా వస్తున్న బైక్ (ఏపీ 13ఎం 3804) పై ఉన్న వ్యక్తి అతివేగంతో బస్సు మీదకు రావడానికి గమనించిన డ్రైవర్ బైకును తప్పించబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొని కాలువలోకి జారింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న వ్యక్తికి తల కు బలమైన గాయాలు తగలడంతో సొమ్మచెల్లి పడిపోయాడు. వెంటనే అంబులెన్స్ ను రప్పించి తాండూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు మృతుని మామ మహేష్ తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణి కులకు ఎలాంటి ప్రమాద ము జరగలేదు. బైకుపై ఉన్న వ్యక్తి దారూర్ మండలం కుక్కింద గ్రామానికి చెందిన కొన్నింటి అంజయ్య (45)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతిచెందిన అంజయ్య కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృత్తిని మామ మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.



ప్రమాదంలో కాలువ లోకి జారిన బస్సు



ప్రమాదం జరిగిన చోట గుమిగూడిన జనాలు



ప్రమాదంలో తుక్కుతుక్కైన బైకు

# ప్రజాతీర్పును గౌరవిస్తున్నా...

● ఓటేసిన ఓటరు దేవుళ్ళకు కృతజ్ఞతలు
● పట్నం సునీత మహేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 04)ః మల్కాజిగిరి లోక్ సభ ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తున్నట్లు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో తన ఓటమిని మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నట్లు వెల్లడించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓటమికి కృంగిపోకుండా ప్రజల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. తనకు ఓటు వేసిన మల్కాజిగిరి ఓటరు దేవుళ్ళందరికి పట్నం సునీతమ్మ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు. ఈ సంధర్భంగా కంటోన్మెంట్ లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీగణేష్ కు, ఎంపీగా గెలిచిన ఈటెల రాజేందర్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# బండి సంజయ్‌కి శుబాకాంక్షలు తెలిపిన బుక్క వేణుగోపాల్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 04) : కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా ఘనవిజయం సాదించిన బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్‌ని ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బుక్క వేణుగోపాల్ కలుసుకుని శాలువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలియచేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడబోతుందని ఈ సందర్బంగా అన్నారు.

# సీసీ రోడ్డు వేశారు.. కానీ నీళ్లు పట్టడం మరిచారు

## పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం



యాచారం మేజర్ న్యూస్( జూన్ 04) బీ మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో గత నాలుగు రోజుల క్రింద ఎంజిఎస్‌ఆర్‌ఆజీఎస్ నిధుల నుండి 15 లక్షల రూపాయలతో గ్రామంలో సీసీ రోడ్డు వేశారు. కానీ, దానికి మళ్ళీ తిరిగి చూసే నాథుడే కరువు అయ్యారు.సీసీ రోడ్డుపై కట్టలు కట్టి క్యూరింగ్ చేపట్టాలి అలా చేపడితేనే రోడ్డు నాణ్యతగా ఉంటుంది.ఇంత వరకు రోడ్డు వేసి రోజులు గడుస్తున్న కూడా క్యూరింగ్ జరగకపోవడంతో.. రోడ్డు వేశామా అంటే వేశాం అన్నట్లుగా రోడ్డు వేసి నిర్లక్ష్యంగా వదిలేశారు. క్యూరింగ్ సరిగా చేయకుంటే పది కాలాల పాటు ఉండాల్సిన రోడ్డు కొద్ది రోజుల్లోనే నెర్రెలు వారి రోడ్డు పగుళ్లు ఏర్పడి ప్రజాధనం వృధా అయ్యే అవకాశం మెండుగా ఉంది. సీసీ రోడ్డు వేసి క్యూరింగ్ చేయకపోవడంపై కాలనీ వాసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వేసిన సీసీ రోడ్డుకు సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్ రోడ్డు వేసి క్యూరింగ్ చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అంతకు ముందు సీసీ రోడ్డు వేయటం జరిగింది.దానికి కూడా రోడ్డు వేసి నీళు రెండు రోజులు పోసి ఆపివేయటం జరిగింది.ఎవరి ఇంటి ముందు వారే నీళు పోసుకుంటున్నారు.అలాగే రోడ్డుపై కట్టలు కూడా తీసుకుంటున్నారు.ప్రజలకు ఉపయోగపడేలా రోడ్డు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కాలనీ వాసులు కోరుతున్నారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సుభాష్ యాదవ్



ప్రసాద్ కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్04)ః రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మర్పల్లి మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జి.సుభాష్ యాదవ్ మంగళవారం వికారాబాద్‌లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదినోత్సవం సందర్బంగా స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను సుభాష్ యాదవ్ తన అనుచరులతో కలిసి గదాను అందజేసి, శాలువతో సత్కరించారు.స్పీకర్ ప్రసాద్ కుమార్ మరిన్ని పదవులు పొంది ఉన్నత శిఖరాలను అదిరోహించాలని సుభాష్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్,నర్సింలు,శేఖర్,దీపక్ గోకుల్,కుల్దిప్, రణ్‌దీప్,తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో కమలం పార్టీ శ్రేణుల సంబురాలు



కందుకూరులో సంబురాలు నిర్వహించుకుంటున్న బీజేపీ శ్రేణులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 04): కేంద్రంలో నరేంద్రమోడి మూడవ సారి ప్రధానమంత్రి కావడానికి ఎన్‌డీఏ సర్కార్ స్పష్టమైన మెజార్టీ, తెలంగాణలో బీజేపీ 8 సీట్లు, చేవేళ్ల పార్లమెంట్‌లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ విజయం సాధిండంతో బీజేపీ పార్టీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. పార్లమెంట్ పలితాలలో భాగంగా మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో బీజేపీ అధ్యక్షులు ఆనేగౌని అశోక్ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం టపాకాయలు కాల్చి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పల్లె కృష్ణగౌడ్, జిట్ట రాజేందర్‌రెడ్డి, బొక్క సత్యనారాయణరెడ్డి, బక్క మల్లేష్, నల్లబోలు నర్సింహరెడ్డి, కళ్ళెం సుధాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శులు నిమ్మ అంజిరెడ్డి, ఊటు మహేందర్, సురసాని భూమిరెడ్డి, కర్నాటి బాబు గౌడ్,కసామల దయాకర్‌రెడ్డి, గంగుల వెంకట్‌రెడ్డి, బాల్‌రాజ్, హన్మంత్‌రెడ్డి, బాలేష్,అరవింద్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,కిషన్ కళ్లెం చెన్నారెడ్డి,మహేందర్,పిట్టల భాస్కర్, రామకృష్ణ, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోరెత్తిన గెలుపు సంబరాలు



కీసర, మేజర్ న్యూస్:నాగారం మున్సిపాలిటీ పరిధిలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజార్టీ సాధించడంతో పార్టీ నేతలు సంబరాలు హోరెతించారు. నాగారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో రాంపల్లి చౌరస్తా వద్ద భారీ బాణసంచ కాల్చి సంబరాలు నిర్వహిం చి పార్టీ నేతలకు, ఈటల అభిమానులకు మిఠాయిలను తినిపించారు. దేశంలో నే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్ గిరి గడ్డపై ఈటెల రాజేం దర్ కమలం జెండాను భారీ మేజరిటీతో ఎగురవేసి తెలంగాణలో కమలం సత్త ఎంటో చూపించమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి, బిజెపి సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, నరేందర్ రెడ్డి, కిషోర్, రాజు, కపిల్, నాయకులు పాల్గొన్నారు.